## పద్మనాభంలో పదివ తరగతి పరీక్షలకు 545 మంది విద్యార్థులు హాజరు

**పద్మనాభం, మార్చి 9,ప్రభాతవార్త**



మండలంలో పలు గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 16 నుండి ఏప్రిల్ ఒకటివ తేదీ వరకు జరగనున్న పదివ తరగతి పరీక్షలకు పద్మనాభం మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 545 మంది విద్యార్థులు హాజరకానున్నారని ఎంఈఒ టి రమణ చెప్పారు. అయితే ఈ సంవత్సరం రెడ్డిపల్లి, పద్మనాభం, ఆర్ వి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రమే పది పరీక్షా కేంద్ర కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు.మండలంలో ఉన్న 11 ప్రభుత్వ పాఠశాలల నుండి 442, మూడు ప్రైవేటు పాఠశాల నుండి 103 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారని చెప్పారు.ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. ఉదయం తొమ్మిది గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు.

## ఘనంగా మేధా ఫౌండేషన్ వార్షిక వేడుక

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**




మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న సంస్థలను ప్రతిఒక్కరూ అభినందించాలని పెదగంట్యాడ వైద్యాధికారిణి డాక్టర్ పైడి హేమలత అన్నారు. చినగంట్యాడలో మేధా ఫౌండేషన్ వార్షిక వేడుకలు మేనేజింగ్ డైరెక్టర్ అత్తోట రవికుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదిగా డాక్టర్ హేమలత పాల్గొని మాట్లాడుతూ సమాజ ప్రగతి కోసం అనేక సంస్థలు ఏర్పడుతున్నాయని కానీ అవి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఫౌండేషన్ చేపడుతోన్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విశిష్ట అతిది ఉక్కు విశ్రాంత ఉన్నతాధికారి ఐవిజి రావు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అట్టడుగున ఉన్నవారికి చేయూతనివ్వాలని కోరారు. అనంతరం వివిధ రంగాలలో మహిళలు అందించిన సేవలకు గాను డాక్టర్ హేమలత, జీలకర్ర భువనేశ్వరి, ఇప్పిలి ఇందిరా బాయి, అత్తోట విజయ కుమారి, మోడేకుర్తి అరుణ, గోనెమడతల శైలజ, కురచ వనిత వేణి, పిసిహెచ్ విజయకుమారి, పినపాటి వినయకుమారి, ఆళ్ల ప్రనూష తదితరుల మహిళలను ఘనంగా సత్కరించాలరు.

## గ్యాస్ పెంపుపై కట్టెల పొయ్యితో నిరసన

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ సోమ వారం 59వ వార్డు లేబర్ జంక్షన్‌లో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. రహదారిపైనే కట్టెల పొయ్యి పెట్టి టీ కాచి అందరికీ పంచిపెట్టారు. ఐద్వా జోన్ కార్యదర్శి విమల, సిఐటియు నేత లక్ష్మణమూర్తి మాట్లాడుతూ.. పాల ధరలు, గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై మోడీ ప్రభుత్వం పెను భారం మోపిందని మండిపడ్డారు. ఎన్నికల వేళ ధరలు తగ్గిస్తామన్న కూటమి నేతలు.. ఇప్పుడు గ్యాస్ ధరలు పెరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు బూడి శ్రీను, గంగాధర్, అప్పయ్యమ్మ పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థినిలకు బహుమతులు అందజేసిన ఎస్ఐ గణేష్

**పద్మనాభం,మార్చి 9, ప్రభాతవార్త**



మహిళా దినోత్సవం సందర్భంగా ఇటీవల కె జి బి వి పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిను లకు సోమవారం విశాలాక్షి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మ నాభం ఎస్ ఐ గణేష్, రూపాలకుల రవికుమార్, మండల బిజెపి అధ్యక్షురాలు టి నాగమణి బహు మతులు అందజేసారు. ఈ సంద ర్భంగా గణేష్ మాట్లాడుతూ మహిళ ఈ సృష్టికి మూలమని,అందుకే దేవతగా కొలుస్తారని అన్నారు. ఇరవై మందికి బహుమతులు, ధృవపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలూరి కృష్ణారావు,మచ్చ సోమేశ్వరరావు, వెంకట్రావు, పేరాజు,కృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య మద్యం విక్రయాలొద్దు

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**




జీవీఎంసీ 58వ వార్డు కోరమండల్ గేటు సమీపంలోని బిజిఎం పాత్రుడు రెసిడెన్సీ వద్ద మద్యం షాపు ఏర్పాటును నిర సిస్తూ స్థానిక మహిళలు రోడ్డుపై బైఠాయించారు. ఉగాదికి ప్రారంభం కానున్న ఖిఅభినవ్ బార్ఖి వల్ల మహిళలు, విద్యార్థులకు ఇబ్బం దులు కలుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలు, పాఠశాలలు ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం తగదన్నారు. షాపు ను తొలగించే వరకుపోరాటం కొనసాగిస్తామని,కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తామని స్థానికులు హెచ్చరించారు.

## మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం: డిప్యూటీ మేయర్

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**

మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు అన్నారు. సోమవారం గాజువాక బీసీ రోడ్డులోని అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో ఆయన ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, జనసేన వీర మహిళలను ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ఇది మహిళా సాధికారతకు ఎంతో తోడ్ప డుతుందన్నారు. జనసేన పార్టీలో మహిళలకు సముచిత స్థానం ఉందని పేర్కొన్నారు. అంతకుముం దు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలు అలరించాయి. కార్యక్రమంలో నేతలు గడసాల అప్పా రావు, గంధం వెంకటరావు, డాక్టర్ హేమలత, ఉషా కిరణ్, నాగలక్ష్మి చౌదరి పాల్గొన్నారు.



## హెచ్‌సీజీ విజాగ్ పింక్ సఖి సారీ వాక్ 2026తో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### - క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్‌పై అవగాహన


**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త**




హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని"పింక్ సఖి సారీ వాక్ 2026 కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళల్లో బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం. బీచ్ రోడ్డులోని విశ్వప్రియకు ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రాంతంలో తెల్లవారుజామున జరిగిన ఈ వాక్‌లో వివిధ వయసుల నుంచి సుమారు 4,800 మంది మహిళలు పాల్గొన్నారు. ఇది నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను మరింతగా ప్రతిబింబించింది.రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అవగాహనతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందించింది. రూ.200 నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజు (రోహిత్ మెమోరియల్ ట్రస్ట్‌కు విరాళంగా) చెల్లించిన మహిళలకు క్రింది ఆరోగ్య పరీక్షలు అందించారు:ఉచిత మామోగ్రామ్ పాప్ స్మియర్ పరీ క్షమహిళా క్యాన్సర్ నిపుణుడితో ఉచిత కన్సల్టేషన్ బీపీ రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అక్కడికక్కడే వైద్యుల సూచనలు తీసుకోవడంతో పాటు మామోగ్రామ్ పాప్ స్మియర్ వంటి ప్రివెంటివ్ స్క్రీనింగ్ సేవల కోసం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం అనే థీమ్‌తో నిర్వహించబడింది. మహిళల ఆరోగ్య సమస్యలపై సమాజంలో ఉన్న సంకోచం మరియు అవగాహన లోపాన్ని తొలగించి, ఆరోగ్యంపై తెరచిన చర్చలను ప్రోత్సహించడం దీని ఉద్దేశ్యం.ఈ సందర్భంగా హెచ్‌సీజీ విజాగ్ క్లస్టర్ హెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. ఆదిత్య కౌరా మాట్లాడుతూ,"పింక్ సఖి సారీ వాక్ వంటి కమ్యూనిటీ కార్యక్రమాలు మహిళల ఆరోగ్యంపై చర్చలను ప్రజల మధ్యకు తీసుకువస్తాయి. మహిళలు పాల్గొని, తెలుసుకొని, స్క్రీనింగ్ చేయించుకునేలా ప్రోత్సహించడం ద్వారా ముందస్తు గుర్తింపుపై అవగాహన పెంచడం మరియు నివారణాత్మక ఆరోగ్య సేవలను సమాజానికి మరింత చేరువ చేయడం మా లక్ష్యం" అని అన్నారు. అదేవిధంగా హెచ్‌సీజీ విజాగ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. ప్రసాద్ ఐ.పి.సీహెచ్ మాట్లాడుతూ హెచ్‌సీజీలో అవగాహన కార్యక్రమాలు కేవలం సమాచారం ఇచ్చే స్థాయిలో కాకుండా, ప్రజలు చర్యలు తీసుకునేలా ఉండాలి అనే నమ్మకం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు రెగ్యులర్ స్క్రీనింగ్‌లు మరియు ప్రివెంటివ్ హెల్త్ చెకప్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రోత్సహిస్తున్నాం. ఇలాంటి సులభంగా అందుబాటులో ఉండే వేదికలు అవగాహన మరియు సమయానికి వైద్య సలహా మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి" అని తెలిపారు.

## ఘనంగా శంకర్ నారాయణ పుట్టినరోజు వేడుకలు

**గాజువాక, మార్చి 9,ప్రభాతవార్త**



జీవీఎంసీ 76వ వార్డు వైకాపా అధ్యక్షుడు మంత్రి శంకర్ నారాయణ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ ఉరుకూటి చందు, మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లా చిన్నతల్లి ముఖ్య అతిథులుగా హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో శంకర్ నారాయణ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కులుకూరి మంగరాజు, కాశి, గోపీనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి

### : మెడికవర్ వైద్య నిపుణులు

**ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో"పర్పుల్ రైడ్" అనే ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ ఇన్‌ఫ్రా, ఆర్‌ఎస్‌ఏ మోటార్ పార్క్ సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ ర్యాలీలో 300 మందికి పైగా మహిళలు, రైడర్లు, వాలంటీర్లు, విద్యార్థులు మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆరిలోవ నుండి ప్రారంభమై అడవివరం వరకు కొనసాగింది. ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం సిటీ పోలీస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. మేరీ ప్రసాంతి హాజరై మహిళల కోసం 10 వేల విలువైన కూపన్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. రవికిరణ్ తో పాటు మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు డా. సాహిత్య, డా. లలిత స్వర్ణ, డా. రమావత్ దేవ్, డా. కార్తీక్ చంద్ర వల్లమ్, డా. విద్యసాగర్ పాల్గొని మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ నివారణ మరియు ముందస్తు స్క్రీనింగ్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ప్లాటిపస్ ఫౌండేషన్ విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఒక మెరైన్ కన్సర్వేషన్ ఎన్‌జిఓ సమాజ సంక్షేమం, మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకొని నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## నైపుణ్యాలతోనే మహిళల ప్రగతి

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



మహిళలు నిరంతరం తమ నైపుణ్యాలకు పదును పెట్టుకుంటూ స్వశక్తితో రాణించాలని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) జిల్లా నోడల్ అధికారి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గొప్ప వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే డబ్బు, కీర్తిప్రతిష్టలు వాటంతట అవే వరిస్తాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లాను, ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మిని, డాక్టరేట్ గ్రహీత డాక్టర్ సుధాను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

## నవ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకం

**మాధవధార, మార్చి 8, ప్రభాతవార్త**

సహనానికి ప్రతిరూపం మహిళలు అని, నవ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఇటీవల విశాఖ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా నియమితులైన బగాది శ్యామలను ఆమె నివాసంలో మాధవధార జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ మహిళలు ఇంటిని,సమాజాన్ని ఉత్తమ స్థితిలో ఉంచేందుకు ఎల్లప్పుడూ పాటుపడతారన్నారు.నేటి సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. బాలికలు విద్యార్థి దశ నుంచి ఉత్తమ విద్యను అభ్యసించి,బాల్యవివాహాలను అరికట్టి ఉన్నత విద్యలో రాణించి ఉత్తమ స్థాయిలో ఉండాలని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, పురుషులతో సమానంగా స్త్రీలకు అనేక అవకాశాలు లభిస్తున్నాయన్నారు.మహిళ లేనిదే సమాజానికి మనుగడ లేదని,మహిళలు బలపడితే కుటుంబాలు,సమాజం బాగుపడతాయన్నారు.



## ఘనంగా శ్రీ బంగారమ్మతల్లి పండగ మహోత్సవం

**ఆనందపురం, మార్చి9, ప్రభాతవార్త:**



మండలంలోని చందక పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో వేంచేసిన శ్రీ బంగారమ్మ పండగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. దీంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానికంగా ఉన్న కోలాట బృందం గుడి వద్ద చేసిన సాహిత్యంతో కూడిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సం దర్భంగా రెండు వేల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమాలను శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించగా, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జనతా వారధికి విశేష స్పందన

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు చేపట్టిన"జనతా వారధి" కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజు ఆధ్వర్యంలో పలువురు బాధితుల సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గాజువాక నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ విజయానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు గిరిజ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, రాకేష్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోండి

### - జీవీఎంసీ కమిషనర్‌కు బీజేపీ నేతల వినతి

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



నగరంలో తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సూచనల మేరకు ఖిజనతా వారధిఖి కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, దాడి రమేష్ తదితరులు కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, నగరంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సామాన్యులపై గ్యాస్ భారం మోపడం అన్యాయం


**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహిళా సమైక్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుడాల జయ మాట్లాడుతూ.. నిత్యవసరాల ధరలతో సతమతమవుతున్న సామాన్యులపై గ్యాస్‌భారం మోపడం అన్యాయమన్నారు. సూపర్ సిక్స్ హామీలతో వచ్చిన ప్రభుత్వం మహిళా దినోత్సవం వేళ ధరలు పెంచడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకురాళ్లు బిహెచ్ఇయమ్మ, లక్ష్మి, వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం

**ఆనందపురం, మార్చి 9, ప్రభాతవార్త:**



మహిళా దినోత్సవం సందర్భంగా ఆనందపురం ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ గ్లోరి పుష్ప మాట్లాడుతూ మహిళలు ఓర్పు సహనంతో ఉండాలని మంచి ఆలోచనలు తో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. మండల మాజీ మైనారిటీ కో ఆప్షన్ సభ్యులు జంగం జోషి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, మహిళలను అందరూ గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రటరీ కోన ప్రకాష్, ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఫాస్టర్ ప్రభుదాస్, కార్యదర్శి ఫాస్టర్ ఆనందరావు, జాన్ మోజేష్, గౌరవ అధ్యక్షులు ప్రశాంత కుమార్ , సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్‌లో శిలాఫలకం ధ్వంసం.. చెట్ల నరికివేత

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



జీవీఎంసీ 71వ వార్డు శ్రీరామ్‌నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు బీభత్సం సృష్టించారు. 15 ఏళ్ల క్రితం నాటి మంత్రి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే గణబాబు ఇతర ప్రతినిధుల సమక్షంలో ప్రతిష్టించిన శంకుస్థాపన శిలాఫలకాన్ని సుత్తులు, గుణపాలతో పగలగొట్టి ధ్వంసం చేశారు. అంతేకాకుండా, దాదాపు 15 ఏళ్ల క్రితం నాటిన మొక్కలు నేడు పెద్ద వృక్షాలుగా మారి నీడను ఇస్తుండగా, వాటిని కూడా నిర్దాక్షిణ్యంగా నరికివేశారు. అడ్డుకోబోయిన వారిని దుర్భాషలాడుతూ, ఘర్షణ వాతావరణం సృష్టించినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రక ప్రాధాన్యత ఉన్న ఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ పప్పు రాజారావు అధికారులను డిమాండ్ చేశారు.

## గీత కార్మికులను ఆదుకోవాలి

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి భరోసానివ్వాలని విశాఖ జిల్లా యాత సంఘం అధ్యక్షులు అండిబోయిన అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ విద్యాధరికి వినతిపత్రం అందజేశారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణించిన వారికే కాకుండా, కాళ్లు చేతులు విరిగి వైకల్యం పొందిన వారికి కూడా ఎన్టీఆర్ బీమా వర్తింపజేయాలని కోరారు. ఆరు నెలలు మాత్రమే వృత్తి ఉంటుందని, మిగిలిన కాలంలో మత్స్యకార, చేనేత కార్మికుల తరహాలోనే పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. తాటి ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటు, అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మీ, రాములప్పడు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కి ఘనస్వాగతం

**గాజువాక,మార్చి 9,ప్రభాతవార్త**



చెన్నై నుండి విశాఖ వచ్చిన బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు విశాఖ విమా నాశ్రయంలో బిజేపి జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, కృష్ణంరాజు, ఒమ్మి రంగనాయ కులు,కొల్లి మనోహర్,జగదీష్,బొత్స సురేష్, చెక్కాకుల రాంబాబు,రవిరాజు, శ్రీనివాస్ ఘణంగా స్వాగతం పలికారు. ఆయన రోడ్డు మార్గంలో బయలుదేరి తన నివాసానికి చేరుకున్నారు.

